క్లుప్తంగా

మొక్కలు నాటారు



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నేషనల్ గ్రీన్ కాప్స్ డివిజినల్ కన్వీనర్ రాజేంద్ర, గ్రీన్‌మాస్టర్ వెంకట సిద్ధులు ఆధ్వర్యంలో విద్యార్థులతో మొక్కలు నాటారు. పచ్చదనం పెంపుతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో మొక్కలను విరివిగా నాటాలన్నారు. ఎంపీడీఓ రాజశేఖర్, హెచ్‌ఎం శ్రీవాణి, ప్రకాష్, వేణుగోపాల్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సహకార కేంద్ర బ్యాంకులో మెరుగైన సేవలు

గంగవరం: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శాఖల్లో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆ బ్యాంకు పలమనేరు శాఖ మేనేజర్/ఏజీఎం ఆషాభి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని మెరుగైన సేవలను ఖాతాదారుల కోసం ప్రవేశపెట్టినట్టు చెప్పారు. ప్రస్తుతం బ్యాంకులో జీరో అకౌంట్‌తో కొత్త ఖాతా ప్రారంభించుకోవచ్చని, రూపే డెబిట్ కార్డు ఇస్తామన్నారు. అలాగే 18 నుంచి 50 ఏళ్ల వరకూ ఏడాదికి రూ.436తో రూ.2లక్షల జీవిత బీమా, 18 నుంచి 70 ఏళ్ల వరకూ ఏడాదికి రూ.20తో రూ.2 లక్షల ప్రమాద బీమా ప్రతి ఖాతాదారునికి కల్పించినట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీపీ సుబ్రమణ్యం

రామకుప్పం: మండలంలోని నారాయణపురం తండాకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పవన్ నాయక్ మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ స్థానిక ఎంపీపీ సుబ్రమణ్యం ద్వారా మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, స్థానిక నేతలు వెంకటేశు నాయక్, సౌందర్యనాయక్, చక్రినాయక్, సుమన్ నాయక్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

గంగవరం: మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. యూటీఎఫ్ కార్యాలయంలో కన్వీనర్ దయానంద అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. గౌరవాధ్యక్షులుగా గుణశేఖర్‌రెడ్డి, అధ్యక్షుడిగా దయానంద, సహాధ్యక్షులుగా షెహజాజి, రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా భాస్కరయ్య, కోశాధికారిగా మురళీక్రిష్ణ ఎన్నికయ్యారు. అలాగే మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లను సైతం ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

అయోధ్య అక్షింతలకు పూజలు

గుడిపాల: అయోధ్య నుంచి శ్రీరామచంద్రుడి అక్షింతలు బుధవారం మండలానికి చేరాయి. అయోధ్య నుంచి చిత్తూరులోని రాములగుడి వీధిలోని కోదండరామస్వామి దేవాలయానికి వచ్చిన అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి శ్రీరామ భక్తులు వసంతాపురంలో ఉన్న వినాయకుని దేవాలయానికి తీసుకొచ్చారు. వీటిని మండలంలోని ప్రతి ఇంటికీ అందజేయనున్నట్లు తెలిపారు. జనవరి 2024లో అయోధ్యలో శ్రీరామ ఆలయ కుంభాభిషేకం ఉంటుందని వివరించారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ లీలారాణి

గంగవరం: పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లె ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ లీలారాణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రోగ్రెస్ కార్డు, విద్యా ప్రమాణాలు, అడ్మిషన్ రిజిస్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల అకడమిక్ పరంగా తెలుగు, ఇంగ్లిష్ మీడియంలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం రోజూ నాణ్యమైన భోజనాన్ని పిల్లలకు పెట్టాలన్నారు.

ఈరోజు

మున్సిపల్ సమావేశం

పుంగనూరు: మున్సిపాలిటీ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు బుధవారం చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. సభ్యులు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

పురాతన ఆలయాలకు మహర్దశ

- రూ.2కోట్లతో వీరాంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధరణ
- ఆలయాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే



హనుమంతురాయునిదిన్నెలో వీరాంజనేయస్వామి ఆలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ రెడ్డెప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

పుంగనూరు: పురాతన ఆలయాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పలు ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తోందని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప అన్నారు. పట్టణంలో హనుమంతు రాయునిదిన్నెలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయాన్ని రూ.2 కోట్లతో జీర్ణోద్ధరణ చేశారు. బుధవారం ఆలయాన్ని ఎంపీ, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో కలసి ప్రారంభించారు. తొలుత వారికి వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ మాట్లాడుతూ, మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పురాతన ఆలయాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, పునః నిర్మించారని కొనియాడారు. పురాతన ఆలయాలు ఉన్న ప్రాంతాల ప్రజలు ఆయా ప్రాంతాలలోని ఆలయాలను అభివృద్ధి చేసుకుని, కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలని కోరారు.

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అంతేకాకుండా కులమతాలు, పార్టీలకతీతంగా పథకాల ఫలాలను నేరుగా అర్హుల ఖాతాకే జమ చేశారని, గత టీడీపీ పాలనలో నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్పితే ప్రజల బాగోగుల్ని, అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జగనన్న చేసిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తుంచుకుని మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ నరసింహప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు జయరామిరెడ్డి, ఆవుల అమరేంద్ర, నాగేంద్ర, నాగభూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధే అజెండాగా ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేస్తున్నట్లు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని పట్రపల్లె కొత్తూరు, గోవిందనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. రూ.30 లక్షల జెడ్పీ నిధులతో సీసీ రోడ్లు ఇక్కడ వేస్తున్నట్టు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని గ్రామాల్లో ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ–సామాజిక సేవ సలహాదారుడు అమరనాథ్, నాయకులు కృష్ణమూర్తి, సురేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల నిర్వహణకు విరాళాలు



కబడ్డీ క్రీడల నిర్వహణకు విరాళమిస్తున్న రాధాకృష్ణ తదితరులు

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 24 నుంచి నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు మాజీ సర్పంచ్ పద్మావతమ్మ, కుటుంబ సభ్యులు రాధాకృష్ణ రూ.25వేలు, డాక్టర్ బీఎస్ అమరనాథ్ బ్రదర్స్ రూ.25 వేలు విరాళమిచ్చారని రాష్ట్ర కబడ్డీ సంఘం అధ్యక్షుడు టి.రామచంద్ర బుధవారం తెలిపారు. విరాళాన్ని తహసీల్దార్ మాధవరాజు సమక్షంలో కబడ్డీ నిర్వాహకులకు అందజేశారు. వీరితోపాటు పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు ఆర్థిక సహాయం చేశారని పేర్కొన్నారు.

అభివృద్ధితో మరోచరిత్ర



పుంగనూరు: అడవినాథునికుంటలో కరపత్ర ప్రచారం చేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి



చౌడేపల్లె: పరికిదొనలో ప్రగతి బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

పుంగనూరు: అర్హులందరికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నవరత్నాల ఫలాలు అందజేసి, గ్రామాలను అభివృద్ధి చేసిందని, తద్వారా ఓట్లు అడగడమే మరో చరిత్ర సృష్టించడానికేనని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండలంలోని అడవినాథునికుంటలో పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డితో కలసి నిర్వహించారు. గ్రామ సచివాలయంలో డిజిటల్ బోర్డు, గ్రామ కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలను పంపిణీ చేసి ఎంపీపీ మాట్లాడారు. పుంగనూరు మండలంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. మంత్రి సహకారంతో ప్రతి గ్రామానికీ సిమెంటు రోడ్లు, కాలువలు ఏర్పాటు చేసి, పైపు లైన్ల ద్వారా మంచినీటిని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వెళ్లి అభివృద్ధి చాటిచెబుదాం

చౌడేపల్లె: జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి చాటి చెప్పాలని ఎంపీపీ రామమూర్తి అన్నారు. బుధవారం పరికిదొన సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే..? కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ, పార్టీ ముఖ్యనేతలతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా అర్హుల ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేసిందన్నారు. అనంతరం గ్రామంలో లబ్ధి పొందిన వివరాలతో ఏర్పాటు చేసిన ప్రగతి బోర్డును, మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీ నెరవేర్చాం

సోమల: దేశంలోనే ఆదర్శవంతమైన పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. బుధవారం మండలంలోని కందూరు మేజర్ పంచాయతీలో సర్పంచ్ మసూద్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీతో పాటు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగాధరం, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో పంచాయతీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.80.34 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ లబ్ధిని దృష్టిలో ఉంచుకుని మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం డిజిటల్ బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి గాలి సురేష్, ఆర్బీకే చైర్మన్ వెంకటేష్, ఉప సర్పంచ్ రామలక్ష్మమ్మ, అబ్జర్వర్ వెంకటరమణ, సచివాలయ కన్వీనర్లు పగడాల శివకుమార్, నాగేంద్ర, అక్తరున్నిసా, సీనియర్ నేతలు రాజారెడ్డి, మెకానిక్ బాషా సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆదరించాలి

సదుం: ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన వైఎస్సార్‌సీపీని రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆదరించాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప కోరారు. మండలంలోని కంభంవారిపల్లె సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సర్పంచ్ రెడ్డి దీప, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, నాయకులు రామచంద్రయ్య, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి

పులిచెర్ల(కల్లూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి అన్నారు. మండలంలోని గడ్డంవారిపల్లె సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా పర్యటించి వివిధ పథకాల రూపేణా ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, రెడ్డీశ్వరరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజప్రసాద్, విజయభాస్కరరెడ్డి, లోకేశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, గోవిందరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని చిత్తుగా ఓడించాలి

రొంపిచెర్ల: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు తెలుగుదేశం పార్టీని చిత్తుగా ఓడించాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని పెద్దమల్లెల సచివాయల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అధికారం కోసం మళ్లీ కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీలు నూలు రెడ్డెప్ప, విజయశేఖర్, సర్పంచులు నాగిరెడ్డి, రమణయ్య, పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, కరీముల్లా, రవీంద్రనాథరెడ్డి, రామనారాయణరెడ్డి, ప్రేమానందం, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



సోమల: కందూరులో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ మసూద్



సదుం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



పులిచెర్ల : గడ్డంవారిపల్లెలో..



రొంపిచెర్ల: పెద్దమల్లెలలో బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ



శాంతిపురం : బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ఆవిష్కరణ

శాంతిపురం: మఠం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును బుధవారం ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ పాలనలో పంచాయతీ ప్రజలకు వివిధ పథకాల రూపేణా రూ.16,09,20,160 అందాయని పేర్కొన్నారు. పరోక్ష ప్రయోజనాలతో మరో రూ 5,36,44,716, పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనుల ద్వారా రూ 3, 26,10,633లను వ్యయం చేసినట్టు వెల్లడించారు. డిబిటి, నాన్ డిబిటి, అభివృద్ధి పథకాల రూపంలో గత నాలుగున్నరేళ్లలో ఒక్క మఠం పంచాయతీలోనే 24,71,75,509 రూపాయలను ప్రభుత్వం వెచ్చించిందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, ఎంపీటీసీ చంద్రప్ప, సర్పంచ్ మురళి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో సీఎం ఆదర్శం



కనమనపల్లెలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్
- గ్రామాలలో ప్రగతి బోర్డులు ఆవిష్కరణ

గుడుపల్లె: దేశంలోనే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారని జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ అన్నారు. బుధవారం మండలంలోని కనమనపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామ సచివాలయంలో పంచాయతీ ప్రగతి బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా14 ఏళ్లు, ఎమ్మెల్యేగా 35 ఏళ్లు ఉన్నా కూడా కుప్పం నియోజకర్గం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలనలో కనమనపల్లె గ్రామ పంచాయతీకి మాత్రం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకుగాను రూ12.50 కోట్లను అర్హులైన లబ్ధిదారులను ఇచ్చామన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంద్రబాబును కుప్పం నుంచి సాగనంపి కరువును పారద్రోలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్ రామక్రిష్ణ, సర్పంచులు భాస్కర్, రామమూర్తి సింగిల్‌విండో మాజీ చైర్మన్ పత్రాలు మునిరత్నం, శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్సీ

ప్రజాభీష్టం మేరకు అభివృద్ధి పనులు

కుప్పం: ప్రజల అభీష్టం మేరకు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో రోడ్డు నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్‌సీపీ, మున్సిపల్ పాలక వర్గం నిరంతరం పనిచేస్తాయన్నారు. పట్టణంలో అవసరం ఉన్న చోట అన్ని విధాలా రోడ్డు, మురుగు కాలువలు, తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 19వ వార్డు పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయం వద్ద రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్యాలెస్ ఎక్స్‌టెన్షన్ జరగాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తే పనులు పూర్తి చేసేందుకు పూనుకుంటామన్నారు. కార్యక్రమంలో 19వ వార్డు ఇన్‌చార్జి సునీల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆశీర్వదించరూ!



ఇంటింటా పసుపు, కుంకుమ,చీర ఇచ్చి ప్రచారం చేస్తున్న దుర్గ

రామకుప్పం: కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి అందరూ సహకరించి ఆశీర్వదించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ ప్రజలను కోరారు. మండలంలోని పెద్దతండా, చిక్కపల్లెతండా పంచాయతీలోని టేకుమానుతండా, బోరింగ్‌తండా, తులసీనాయక్ తండా గ్రామాల్లో బుధవారం ఆమె విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరించారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త ఎనలేని కృషి చేస్తున్నారని, నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. భరత్‌కు ఈసారి ఎన్నికల్లో ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, నేతలు భాస్కర్‌నాయక్, మోహన్ నాయక్, రవినాయక్, చిన్నరాజునాయక్, సోమునాయక్, పార్టీ మండల ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్

గంగవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌కి సంబంధించి షెడ్యూల్ విడుదల చేసినట్టు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ తెలిపారు. బుధువారం తన కార్యాలయంలో మండల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులకు కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 27వ తేదీ నుంచి ప్లేయర్ల రిజిస్ట్రేషన్లు మొదలవుతాయని. డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటు ప్రారంభయవుతుందన్నారు. పురపాలక సంఘ పరిధిలోని విద్యార్థినీవిద్యార్థులు తమ పేర్లతో సంబంధిత వార్డు సచివాలయాల పరిధిలో ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓవిద్యాసాగర్, ఎంఈఓ2 విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవరాయశర్మ గొప్ప గణిత అవధాని

బంగారుపాళెం: గణిత అవధాన విద్యలో లక్కోజు సంజీవరాయశర్మ గొప్పవారని మంగళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి అన్నారు. సంజీవరాయశర్మ జయంతిని బుధవారం ఏపీ గణిత ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ్‌శివప్రసాద్ మాట్లాడుతూ, తెలుగువాడైన లక్కోజు సంజీవరాయశర్మ గణిత అవధాన విద్యలో ఎంతో ప్రతిభ చూపినప్పటికీ ఆయనకు తగిన గుర్తింపు రాకపోవడం దురదృష్టకరమన్నారు. 9వ తరగతి విద్యార్థి పునిత్‌సాయి సంజీవరాయశర్మ వేషధారణలో నిర్వహించిన నమూనా గణిత అవధాన కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థిని హేమ లక్కోజు జీవిత విశేషాలను గురించి వివరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవి, సంపంగి, పిళ్లారప్ప, ప్రేమకృష్ణ, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, భారతి పాల్గొన్నారు.

కొనుగోలుదారుల ఆనందానికి అవధుల్లేవ్!



ప్రైమ్.2.0 డాక్యుమెంట్‌ను కొనుగోలుదారుకు అందజేస్తున్న ఎస్ఆర్ఓ బాలాజి

పుంగనూరు: తమ కార్యాలయంలో ప్రైమ్.2.0 ద్వారా కొనుగోలుదారులకు పత్రాలను అప్పటికప్పుడే ఇస్తుండడంతో వారి సంతోషానికి అవధుల్లేవని సబ్‌రిజిస్ట్రా ర్ బాలాజి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆ యన విలేకరులతో మాట్లాడారు. జిల్లా అధికారుల ఆ దేశాల మేరకు ప్రైమ్.2.0ను మంగళవారం ప్రారంభించి ఐదు పత్రాలను రిజిస్ట్రేషన్ చేశామన్నారు. తొలిరో జు కొంత ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం 15 పత్రాలను రిజిస్టర్ చేశామన్నారు. ఈసందర్భంగా బైరెడ్డిపల్లె మండలం టిఎన్.కుప్పం గ్రామానికి చెందిన జయప్రకాష్ కొనుగోలు చేసిన భూమి దస్తావేజులను అతనికి సబ్‌రిజిస్ట్రార్ అందజేసి మాట్లాడారు. వారం రోజుల్లో పూర్తి స్థాయిలో ప్రైమ్.2.0 అమలు చేయనున్నట్టు చె ప్పారు. 1998 నుంచి ఉన్న కార్డు విధానాన్ని ప్రభు త్వం మార్పు చేసిందని, దీని స్థానంలో వచ్చిన ప్రైమ్. 2.0ను డాక్యుమెంట్ రైటర్లు అవగాహన చేసుకుంటే ఎంతో సులువుగా ఉంటుందన్నారు. పత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ఆమోదించడం, డాక్యుమెంట్ల ను కొనుగోలుదారులకు క్షణాల్లోనే ఇస్తున్నామన్నారు. ఇక మీదట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పత్రాల కో సం పడిగాపులు కాయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

నమ్మశక్యంగా లేదు

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో భూమి కొనుగోలు పత్రాలు అప్పటికప్పుడు ఇస్తున్నారంటే నమ్మలేకపోయాం. ఈరోజు తీసుకున్నాం. చాలా సంతోషంగా ఉంది. ఇలా వేగవంతంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రర్లు, పత్రాలు అందజేసే కార్యక్రమాలు రూపొందించిన ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు చెబుతున్నాం. -పి.జయప్రకాష్